# తెగిన లింకు

రచయిత :
చెలికాని శ్రీరామారావు

వసంతకాలపు పొద్దు. ప్రకాశమానంగా వున్న సూర్యకిరణాలు నే చదువుకునే గదిలోకి వొచ్చిపడుతున్నాయి. నేను రాసుకునేబల్లకి దగ్గరేవున్న అద్దంమీద కిరణాలు పడుతున్నాయి. అంతేకాదు కిటికీలో వ్రేలాడుతూన్న పికిలిపిట్ట పంజరంమీదకూడా కిరణాలు పడుతున్నాయి. ఆనందంపట్టలేక పికిలిపిట్ట శ్రావ్యంగా పలుకుతూంది. దాని పలుకులు నా ఆలోచనకి భంగం కలిగించాయి.

నేను రాస్తున్నాను కాని, ఆపికిలిపిట్ట పలుకులవల్ల రాతసాగలేదు. అకస్మాత్తుగా చప్పడయింది, రెక్కల రెపరెపలు వినిపించాయి, పలుకులు ఆడిపోయేయి. నేనులేచి తొందరగా కిటికిటీ దగ్గరకి వెళ్ళాను. పంజరం క్రిందపడి వుంది. గింజలు చెల్లాచెదరై పోయేయి, నీళ్లు ఒలికిపోయి గిన్నెబోర్లపడివుంది, తివాసీ తడిసి గత్తరై పోయివుంది. పిట్ట భయపడి సొమ్మసిల్లింది. పంజరానికి తగిలించినగొలుసు తెగిపోయింది. ఒక్కలింకే తెగిపోయింది. అంతే! కాని, ఈ జరిగిన గత్తరకి అదొకటీ చాలు. నేను ఆపంజరంతీసి గింజలన్నీ వూడ్చి పోగు చేశాను. అప్పుడు ఆ తెగిపోయిన గొలుసుతీసి లెక్కపెట్టడం మొదలెట్టా: ౨౦,౩౦,౪౦,౫౦, ౧౫౧ ఆదిగా. అన్నీ దిట్టంగానే వున్నాయి. కాని, వాటిలో వొకటి- నిజంగా వొక్కటే- ఈఅల్లరికి కారణం. ఏమి టీవిచిత్రం? గొలుసు బలంఅంతా ఆ వొక్కలింకుమీదే ఆధారపడి వుందా! తక్కిన ౧౫౧ ఎంతదిట్టంగా వుంటే మాత్రం, ఏం ప్రయోజనం? ఒక్కలింకు విరిగిపోతే గొలుసుఅంతా విరిగిపోయినట్టేకదా! తక్కిన ౧౫౧ లింకులూ విడిపోయినట్టేకదా! ఈ దృశ్యంఅంతా కనపర్చాను. భగవంతుడేం చెబుతూన్నదీ రాస్తాను.

ఎవ్వడైతే ధర్మంఅంతా ఆచరిస్తూ ఒక్కరవ్వంత వ్యతిరేకంగాచేస్తేచాలు వారు పూర్వపుధర్మంఅంతా ఆచరించనట్టే లెక్క. నువ్వు కొంచమైనా వ్యతిరేకంగా నడవకండా ధర్మంతో ఆచరిస్తున్నావా? ఒక్కసంగతి జ్ఞాపకం పెట్టుకో. భగవంతుని గొలుసులో వొక్కలింకు తెగినా చాలు గొలుసుఅంతా తెగిపోయినట్టే.

('మార్గదర్శిని' నుండి.)

వజ్రాయుధము
కలరారోగనివారిణి
కడుపునొప్పి,
విరేచనములు,
వాంతులు,
సమస్త అజీర్ణములు
పోగొట్టును.
సీసా 1-కి రు. 0-4-0
సమస్త ఆయుర్వేద ఔషధములు మావద్ద దొరకును. కేటలాగు ఉచితము!
మృత్యుంజయ ఫార్మసి
గాంధినగర్, బెజవాడ.